# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక








సంచిక :179 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ శుక్రవారం 02-8-2024 వెల : .రూ. 5.00




## వయనాడ్‌లో 291కి చేరిన మృతుల సంఖ్య

### మరో 200 మంది గల్లంతయినట్లు వెల్లడి

వయనాడ్,
కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి చేరింది. మరో 200 మంది అచూకీ గల్లంతైనట్లు అధికారులు తాజాగా అంచనా వేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొండచరియలు విరిగిపడటంతో.. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లు లేకుండాపోయిన సంగతి తెలిసిందే. వందలాది -మిగతా 2 లో


# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం



- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- సొంత చెల్లెలు జైలులో ఉన్నా ఇక్కడ రాజకీయం
- వారిని నమ్ముకుంటే అంతే సంగతులు...
- సబిత, సునీతలకు సిఎం సుతిమెత్తని హెచ్చరిక
- పరోక్షంగా బిఆర్ఎస్ వీడాలని సూచన

01,ఆగష్టు (చైతన్యగళం)–హైదరాబాద్,

అక్కలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయ చేస్తోందని.. సభను స్తంభింప చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని సొంత అక్కలుగానేభావించానని.. ఓ అక్క తనను నడి బజారులో వదిలేసినా ఏం అనలేదని అన్నారు. మరో అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లానని.. అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ -మిగతా 2 లో



## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

- కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం
- నాలుగు గంటలు నిలుచున్నా మైక్ ఇవ్వలేదు
- రాష్ట్రంలో మహిళలకు రోణ లేకుండా పోయింది
- మీడియా సమావేశంలో మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

01,ఆగష్టు (చైతన్యగళం)–హైదరాబాద్,

:కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం -మిగతా 2 లో



## ఎవరి భిక్ష వల్లనో మంత్రి పదవి రాలేదు

- ఆనాడు నీవు టిఆర్ఎస్‌లోనే ఉన్నావ్
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్

2



## కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

- విడివిడిగా రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అమిర్‌ఖాన్ల పేర్లు సిఫార్సు
- జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ
- ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల జాగా..ఉద్యోగాలు
- జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నుంచి నీటి తరలింపు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

01,ఆగష్టు (చైతన్యగళం)–హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ -మిగతా 2 లో

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం



- ఉపకులాల వర్గీరణను సమర్థించిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి
- ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు

01,ఆగష్టు (చైతన్యగళం)–న్యూఢిల్లీ,

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది..-మిగతా 2 లో

## వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం



- ఇష్టానుసారంగా ప్రజల ఆస్తుల దోపిడీ
- సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు
- ప్రజావేదిక పెన్షన్ల పంపిణీలో సిఎ చంద్రబాబు

సత్యసాయి,
వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో రాష్టాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో నిర్వహించిన ప్రజావేదికలో పింఛను లబ్దిదారులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ -మిగతా 2 లో

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్

- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క
- క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,
తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి -మిగతా 2 లో

# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం

(మొదటి తరువాయి)

తిరుగుతున్నట్లు చెప్పారు. ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తేయాలని ఎప్పుడైనా చెప్పారా.? అంటూ సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని ఆ అక్కలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. 'పార్టీని వదిలి వెళ్లిన వారిలో ఒకరు మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారు. నన్ను నమ్ముకున్న ఇద్దరు అక్కలు మంత్రులై ముందు వరుసలో ఉన్నారు. ఇక ఆ తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తీహార్ జైలులో ఉన్నారు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యురాలు, ఆదివాసీ బిడ్డ సీతక్కను ఎంతో అవమానకరంగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అవమానించేలా సోషల్ మీడియాలో మీమ్స్ పెట్టారని.. ఇదేనా మీ నీతి అంటూ ప్రశ్నించారు. తాను మహిళలను గౌరవిస్తానని.. నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులయ్యారని అన్నారు. దళితుడైన స్పీకర్ ముందు కింద కూర్చోవడం ఇష్టం లేకే కేసీఆర్ సభకు రాలేదని ధ్వజమెత్తారు. దళితుడిని అధ్యక్షా అనే పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని అన్నారు. 'బీఆర్ఎస్ దళిత వ్యక్తిని సీఎంను చేస్తానని మోసం చేసింది. దళితునికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినట్లే ఇచ్చి చెప్పి బర్తరఫ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ.. ఏఐసీసీ అధ్యక్షునిగా ఖర్గేను నియమించారు. గద్దం ప్రసాద్‌ను స్పీకర్‌ను చేశారు.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించిన తీరు చూస్తే చెప్పుతో కొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి బిడ్డను అవమానిస్తే ఊరుకుందామా అని ప్రశ్నించారు. సునీతా, సబితా ఇంద్రారెడ్డి కోసం నేను కొట్లాడిన అని తెలిపారు. నన్ను నమ్ముకున్న అక్కలు ఇవాళ మంత్రులుగా ఉన్నారని తెలిపారు. సీతక్కను కుటుంబసభ్యురాలిగా చూసుకుంటానని.. ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులు అయ్యారని అన్నారు. దిక్కుమాలిన తమ్ముడిని నమ్ముకున్న మీరు ఏమయ్యారని సునీతా, సబితా ఇంద్రారెడ్డికి హితవు పలికారు.

# కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)

ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైందని సబిత అన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్ సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుంది.. రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

(మొదటి తరువాయి)

గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క,శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినెట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాంరెడ్డి, అమీర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినెట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినెట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినెట్ చర్చించింది.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం

(మొదటి తరువాయి)

సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వారే వైకాపా పాలనలో ఇష్టానుసారం దోపిడీ చేశారని విమర్శించారు. సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి వాటిపై కూడా ఫొటోలు వేయించుకున్నారని విమర్శించారు.ఐదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టలేదు కానీ, రుషికొండలో ప్యాలెస్ కట్టారు. మేం పాలకులం కాదు.. సేవకులమని గుర్తించాలి. వాస్తవాలు తెలియజేసేందుకు 7 శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజల ఆదాయం పెంచే కార్యక్రమాలు చేపడుతున్నాం. రాళ్ల సీమను రతనాల సీమగా చేసే బాధ్యత మాది. పట్టు పరిశ్రమతో మంచి ఆదాయం.. ఉపాధి కల్పన. తెదేపా హయాంలో సాగునీటికి రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. కరవు జిల్లాలో కియా మోటార్స్ తీసుకొచ్చాం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు ఉండదు. అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. పంటలకు గిట్టుబాటు ధరకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులోకి తెస్తాం. మడకశిరలో రూ.60 కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మిస్తాం. ఈ ప్రాంతంలో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తాం. పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తాం. పేదలందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షల ఆర్థిక సాయం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు

# మహిళలను అవమానించిన సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిదొక్కరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపైనా వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. నిన్న ఉదయం ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చను మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటూ కేటీఆర్ డిమాండ్ చేస్తుండగా.. మధ్యలో రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. 'ప్రతిపక్ష సభ్యులు కలిసివస్తారనుకున్నాం. కానీ, ప్రతిపక్ష నేత సభకు రారు. కేటీఆర్‌కు సూచన చేస్తున్నా. వెనక ఉన్న అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు. వాళ్లను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సిందే' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# వయనాడ్‌లో 291కి చేరిన మృతుల సంఖ్య

(మొదటి తరువాయి)

గృహాలు నేలమట్టమయ్యాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్నకొద్దీ శవాలు బయటపడుతున్నాయని సహాయక బృందాలు చెబుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల వాలు 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్లే ప్రమాదతీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో 8కి.మీ మేర కొట్టుకెళ్లినట్లు తెలిపారు.

# ఎవరి భిక్ష వల్లనో మంత్రి పదవి రాలేదు

**-ఆనాడు నీవు టీఆర్ఎస్‌లోనే ఉన్నావ్**

**-సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్**

హైదరాబాద్,

అసెంబ్లీ సమావేశాలు ఈరోజు కూడా వాడివేడిగా జరిగాయి. సభలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అప్పట్లో వైఎస్ వల్ల హరీశ్‌రావు మంత్రి అయ్యారని సీఎం గుర్తుచేశారు. ఈ విషయంపై హరీశ్‌రావు కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అనాడు నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. శ్రీమతి సోనియా గాంధీ గారి కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినపుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నావ్.. ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్, నిక్కి నిక్కి చూశావ్. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమి తెలియనట్టు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావు. పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో పదవులను గడ్డి పోచలుగా త్యజించిన చరిత్ర మాది. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర నీది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నావు' అని హరీష్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ రాజకీయాలు రోజుకో పరిణామం హీటెక్కిపోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు మొదలుకుని.. గురువారం వరకూ ఎలా జరుగుతున్నాయో గమనిస్తున్నాం. ఒకరోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. మరో రోజు మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు ఇలా ఒక్కొక్కరిపై సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

(మొదటి తరువాయి)

విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ది చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలను ఆగౌరవపరిచినందుకు నిరసనగా సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**వెల్దండ ఆగస్టు 1 (చైతన్య గళం):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదేశానుసారం వెల్దండ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది. మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిండు సభలో తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపైన, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికీ మనసులను నొప్పించాయని. జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళ,ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని అన్నారు. చేసినటువంటి వాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలను ఆగౌరపరిచినట్టుగా ఉన్నవి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సిఎం దిష్టిబొమ్మ దాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో. చల్లా మధుసూదన్ రెడ్డి యూత్ వింగ్ జంగిలి యాదగిరి పోలే అశోక్ జంగిలి ప్రవీణ్ జోగు రవికుమార్ పోతే పల్లి కొండల్ యాదవ్ చంద్రశేఖర్ శేఖర్ వెంకటేష్ పిల్లి శ్రీను మల్లేష్ ముదిరాజ్ గణేష్ పాల్గొన్నారు

## రేషన్ దొంగల ఆట కట్టిస్తాం

**-ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన రఘునందన్**

**ఆమనగల్లు ఆగస్టు 1 (చైతన్య గళం):** ఆమనగల్లు రేషన్ బియ్యం ను అక్రమంగా రవాణా చేసే వాహనాల ఆర్ సి రద్దు కు సిఫారసు చేయనున్నట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారం నాడు ఆయన ఆమన గల్లు లో మాట్లాడుతూ కొందరు డీలర్లు జనం వద్ద నుంచి రేషన్ కొని వెంట వెంట నే ద్విచక్ర వాహనాల పై తరలించి స్థానిక రైస్ మిల్లు ల కు చెరవేస్తున్నారన్న సమాచారం ఉందన్నారు. మరికొందరు డీలర్లు ఊరి చివర ఉన్న ఇళ్లలో అక్రమ నిల్వల్ని దాచి,ఆ తర్వాత మిల్లుల కు తర్లుస్తున్నారాని తెలిసిందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో అరెస్టు ఐన వ్యక్తుల లైసెన్స్ రద్దుకు కూడా సిఫారసు చేయనున్నట్టు రఘునందన్ స్పష్టం చేశారు. ప్రతి నెల రేషన్ ప్రారంభం కాగానే..కొనడం,అమ్మడం పరిపాటి గా మారిందని రఘునందన్ అన్నారు.

## రైతులతో కలిసి జవీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**-రైతుల రుణ మాఫీ రైతుల దృష్టి మరల్చడానికే సబితా ఇంద్రారెడ్డి చర్చ తెరాలేపిన BRS**

**-టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**కడ్తాల్ ఆగస్టు 1 (చైతన్య గళం):** కడ్తాల్ మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిచ్య నాయక్ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు ఆ యి ళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు స్థానిక రైతులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మొదటి, రెండవ విడతలల్లో లక్ష రూపాయల రుణం, లక్ష యాభై వేల రుణం మాఫీ 17లక్షల 75 వేల 235 మందికి 12 వేల రెండు వందల ఇరవై నాలుగు మందికి రుణ మాఫీ చేయడం రైతుల్లో సంతోషాన్ని నింపింది అని మూడవ విడత 2 లక్షలు రూపాయలు త్వరలో మాఫీ జరుగుతుంది అని రైతులు అందరికి రుణ మాఫీ జరుగుతుంది అని ఏ



ఒక్క రైతు అధైర్య పడొద్దని శ్రీనివాస్ గౌడ్ అన్నారు రైతులకు మంచి జరుగుతుంటే ఓర్వలేక రైతులు కాంగ్రెస్ పక్షాన నిలుస్తూనరాని భయం తో సభిత ఇంద్రారెడ్డి ని అనని మాటలు అన్నారని ముఖ్యమంత్రిని విమర్శించడం BRS నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టడం సిగ్గుచేటు అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో రెండు పర్యాయలు మంచి పోర్ట్ పోలియో మంత్రి పదవులు మరియు పార్టీ లో ఎన్నో పదవులు అనుభవించి నమ్మిన పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేసింది నిజం కదా 2018 లో కాంగ్రెస్ పార్టీలో గెలిచి సిఎల్పి నాయకుడుగా మల్లు భట్టి విక్రమార్క గారికి వచ్చిన ప్రతిపక్ష నాయకుని హోదా లేకుండా చేయాలనే కుట్రతో బిఆర్ఎస్ పార్టీ లో చేరింది నిజం కదా సబితా ఇంద్రారెడ్డి గారు గతం లో కేసిఆర్ మహిళ లను కించపరుస్తున్నాడని మహిళలకు గౌరవం ఇవ్వడం లేదు అని మహిళలు అందరు కేసిఆర్ కు వ్యతిరేకంగా ఉండాలని ప్రజాస్వామ్యం ముసుగులో నియంత పాలన సాగిస్తున్నాడు అని విమర్శించిన సబితమ్మ నేడు బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ మంచివారు అయ్యి కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి, భట్టి కాంగ్రెస్ నాయకులు చెడ్డవారాయ్యారా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు అని ప్రజలే వారికీ తగు బుద్ధి చెప్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమం లో చేగురి, వెంకటేష్, లక్ష్మయ్య, బాలరాజ్, మాజీ సర్పంచ్ లు శంకర్, రాము, పాండు, శంకర్, కో ఆప్షన్ బాబా, ముత్తి కృష్ణా, బిక్షపతి,క్యామా రాజేష్, బోసు రవి, రామకృష్ణ, భాను కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సి ఈ ఐ ఆర్ విధానం ద్వారా ఫోన్ల రికవరీ

**-రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి**



**వనపర్తి ఆగస్ట్ 1 (చైతన్య గళం):** సీఈఐఆర్ విధానం ద్వారా సెల్ఫోన్ లను రికవరీ చేశామని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు.వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంత మంది బాధితులు 34 సెల్ ఫోన్లు చోరీకి గురైనట్లు గత సంవత్సరం ఫిర్యాదు చెయ్యగా దానిపై విచారణ చేపట్టిన రూరల్ పోలీసులు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 4 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అపరిచితులు ఫోన్లను అమ్మినా గానీ కొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని, ఎవరైనా మీ దగ్గరికి వస్తే ఖచ్చితంగా అతని దగ్గర ఫోన్ సరైనదా కాదా అని తెలుసుకొని తీసుకోవాలని మొబైల్ షాపు యజమానులను హెచ్చరించారు. మిగతా ఫోన్లను కూడా త్వరలోనే రికవరీ అయ్యేవిధంగా చూస్తామని బాధితులు ధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

## అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు

**-రేషన్ కార్డుల జారీకి క్యాబినెట్ ఆమోదం**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి ఆగస్టు 1 (చైతన్య గళం):** గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే చర్యలు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు.నిరుపేద కుటుంబాల్లో అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డు లు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుపరుస్తుందని ఎవరు ఎక్కడ కూడా నిరుత్సాహానికి గురి కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు.అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాత గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఇకపై అన్నదాతల భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

**-సిపిఐ జిల్లా నేతలు**

**వనపర్తి ఆగస్టు 1 (చైతన్య గళం):** వనపర్తి ప్రజల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని సిపిఐ జిల్లా నేతలు ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీ వద్ద ధర్నా చేశారు. ముందుగా అంబేద్కర్ చౌక్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జే. రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. వనపర్తి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురికి కోపంగా తయారైందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ల విస్తరణ అసంపూర్తిగా ఉందన్నారు. పూర్తి చేయాలని కోరారు. పట్టణంలో పార్కు స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని విచారణ చేసి స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు పందులు, కోతులు, వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. వీధి కుక్కల నియంత్రణ (పునరుత్పత్తి నివారణ కేంద్రం) కోసం లక్షల వ్యక్తించి కట్టినా నిరుపయోగంగా ఉందని, పని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గతంలో విలీనమైన మెట్టుపల్లి, రంగం గడ్డ, నందిమల్లగడ్డ, వశ్య నాయక్ తాండ ను విలీనం చేశారని, దశాబ్దాలు




గడిచిన కనీస వసతులు కల్పించలేదన్నారు. తాజాగా గత మున్సిపల్ ఎన్నికల ముందు వనపర్తి సమీపంలోని రాజనగరం, నాగవరం, శ్రీనివాసపూర్, మర్రికుంట, నర్సింగాయి పల్లి లను మున్సిపాలిటీలో విలీనం చేశారని ఐదేళ్లు కావస్తున్న వాటికి రోడ్లు, డ్రైన్లు, తాగునీటి లైన్లు వంటి మౌలిక వసతులు కల్పించలేదన్నారు. వనపర్తి పాత పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు.పీర్లగుట్ట, చిట్యాల రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలకు రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు కనీసం వసతులు లేవని, కల్పించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావుకు వినతిపత్రం సమస్యలను దృష్టికి తెచ్చి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ పార్కు స్థలాలను అన్యాక్రాంతం కాకుండా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అన్యాక్రాంతమైన వాటిపై విచారణ చేయిస్తామన్నారు. కుక్కల పునరుత్పత్తి నివారణ కేంద్రాన్ని వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. 'పట్టణ ప్రగతి' కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. రోడ్డు ,డ్రైనేజీలు, పైపులైన్ల నిర్మాణం నిధులతో ముడిపడ్డ అంశమని కౌన్సిల్లో పెట్టి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిపిఐ నాయకులు నాగన్న,శాంతన్న, చిలుక కృష్ణయ్య,ఎత్తం మహేష్, వంశీ,జయమ్మ ,చంద్రశేఖర్, నజీర్, లింగస్వామి, శాంతన్న, వెంకటేశ్వర్లు, బాలయ్య, స్వామి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి ఆగస్టు 1 (చైతన్య గళం):** అసెంబ్లీ సాక్షిగా మహిళా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని మహిళలను నమ్ముకుంటే ముంచుతారని, బతుకు బస్ స్టాండ్ అవుతుందని అవమానకరంగా మాట్లాడి మహిళలను కించపరిచిన రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ చౌరస్తాలో సి.ఎం దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమములో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,విద్యార్థి జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్,బాగ్యరాజ్, నందిమల్ల.సుబ్బు, అలీమ్, రామస్వామి,వజ్రాల.రమేష్ పాల్గొన్నారు.

### రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకుల నిరసన...

సి.ఎం.రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి కి క్షమాపణ చెప్పాలని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో నిరసన తెలిపారు.ఈ కార్యమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ కంచె రవి,నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డిమహిళా నాయకురాలు మాజీ కౌన్సిలర్ జమ్ముాలమ్మ, సర్పంచ్ శారద, మధులత,కవిత నాయక్,ఉమ, యుగంధర్ రెడ్డి ,జోహెబ్ హుస్సేన్, డ్యానియల్,బాబు నాయక్, సిరివాతటి. శంకర్, శిరిగిరీ. మన్నెం, గంధం. విజయ్, పాషా, ఆరీఫ్, అఖిలందర్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ శాసన సభ్యులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి

-రేవంత్ రెడ్డి ది ఉన్మాద భాష ముఖ్యమంత్రి పదవికి కళంకం
-ముఖ్యమంత్రి పదవి హుందాతనాన్ని కాపాడాలి ప్రతిపక్షాలను గౌరవించాలి
-రేవంత్ రెడ్డి పుట్టినిల్లు బిఆర్ఎస్ అని మరవద్దు
-అహంకారంతో మాట్లాడితే అంతం కాక తప్పదు.
-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ఆగస్టు 1 (చైతన్య గళం):** మాజీ మంత్రి,సీనియర్ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని అసెంబ్లీ సాక్షిగా అక్కలను నమ్ముకుంటే మునుగుతారు, బతుకు బస్ స్టాండ్ అవుతుందని అవమానించిన సి.ఎం.రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాక రైతులు,నిరుద్యోగులు, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆటో యూనియన్ కార్మికులు ఒకవైపు ఆందోళనలు చేస్తుంటే వారి దృష్టి మారల్చడానికి సంబంధం లేకుండా రాజకీయ ప్రేరిపిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. క్షుద్రరాజకీయాలే శరణ్యంగా ఉన్న రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి మునిగిపోవడం ఖాయమని అన్నారు.బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే ల ఇండ్లకు వెళ్లి బేరసారాలు ఆడుతున్న రేవంత్ రెడ్డికి బి.ఆర్.ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు.గతములో చట్టబద్ధంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే అని అన్నారు.హోల్ సేల్ గా రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. రాజకీయాలలో ఓటమి గెలుపులు సహజమని అహంకారం పనికిరాదని 2018 ఎన్నికలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అన్న మాటకు మీరు కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు.పాలన శూన్యం చేసి హామీలు అటకెకించి కాలయాపన చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేశారని అన్నారు.కాబట్టి వెంటనే సబితా ఇంద్రారెడ్డి తో పాటు రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణలు చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశములో గట్టు యాదవ్, బి.లక్మయ్య, వాకిటి. శ్రీధర్, పి.రమేష్ గౌడ్, మాణిక్యం,విజయ్ కుమార్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ కంచె రవి,నాగన్న యాదవ్, ఉంగ్లమ్ తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశపు గిరి, జోహెబ్,చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

-మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్



**కడ్తాల్ ఆగస్ట్ 1 (చైతన్య గళం):** తెలంగాణ రాష్ట్ర నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయినా సబితా ఇంద్రారెడ్డి ,సునీతా రెడ్డి ఇతర బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరుస్తూ మాట్లాడడం అత్యంత దారుణం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సబితా ఇంద్రా రెడ్డిని అవమానపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడం తగదు అని అదేవిధంగా సబితా ఇంద్రా రెడ్డి తెలంగాణ రాష్ట్ర తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని తెలంగాణ రాష్ట్ర సాధన వారి భర్త ఇంద్రారెడ్డి గురించి పార్టీ స్థాపించారని తెలంగాణ రాష్ట్ర బాగోగుల గురించి కాంగ్రెస్ పార్టీలో ఆయన స్థాపించిన పార్టీని విలీనం చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా సబిత ఇంద్రా రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యి రాష్ట్రానికి అనేక సేవా అందించారు అలాంటి సీనియర్ శాసన సభ్యురాలును అవమానపరిచే విధంగా వాక్యాలు చేయడం సమంజసం కాదని వారు అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చే గౌరవం ఇదేనా గాల్లిలలో చిల్లర నాయకులు మాట్లాడే విధంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడడం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మహిళా ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించి మహిళా సాధికారిత కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో చేశారని గుర్తు చేశారు .అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతు గా బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతు,మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, నరసింహ గౌడ్ ,డైరెక్టర్ సేవ్య నాయక్ ,వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు ప్రియా, రమేష్, మంజుల, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తిని కలిసిన కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు ఆగస్టు 1 (చైతన్య గళం):** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి సతీమణి, ప్రముఖ విద్యావేత్త, రాజ్యసభ సభ్యురాలు, సుధా మూర్తిని ఢిల్లీలోని ఆమె నివాస గృహంలో, నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్ గురువారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన అపారమైనదని, ఆమె రాజ్యసభలో ఉండడం. మన నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనమని శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.

## కృష్ణా నదిలో కొట్టుకపోయిన వృద్ధుడు



**అమ్రాబాద్ ఆగస్టు 1 (చైతన్య గళం):** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం పాతాళ గంగలో స్నానం కోసం వెళ్లి నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెంకటాపూరనికి చెందిన చొప్పరి యాదయ్య అనే వృద్రుడు వరద ఉధృతిలో కొట్టుకుపోయాడు. శ్రీశైలం. డ్యాం నిండుకుండలా మారడంతో 10. గేట్లు ఇట్టి నీటిని విడుదల చేయడంతో నీటి వృద్ధికి పెరిగి బుద్ధుడు నిండిలో కొట్టుకుపోయాడు ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వృద్ధుని కోసం గాలిస్తున్నట్లు ఈగలపెంట పోలీసులు తెలిపారు.

## పండిత కల సాకారం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో
పండితులది ఏకోపాధ్యాయ వృత్తికాదు
వందల మంది విద్యార్థులున్న
ఉన్నత పాఠశాలల్లో ఏకోపాధ్యాయవృత్తి
సమాన జీతం లేని భాషోపాధ్యాయవృత్తి


ఏనాడు ప్రాథమిక బడిమెట్లు ఎక్కలేదు
ఏనాడు ఉన్నత బడిమెట్లు దిగనులేదు
మాకు ఎవరూ...! సాటిలేరు పోటీలేరు
మాకు మేమే సాటీ-మాకు మేమే పోటీ
వెనుదిరుగలేదు హక్కులకై పోరాటము

తెలుగులోనే పదవ తరగతి చదివినం
తెలుగులోనే ప్రీ.డిగ్రీ.కోర్సులు చేసినం
తెలుగులోనే బీ.ఏ లాంగ్వేజెస్......!
తెలుగులోనే ఎం.ఏ లాంగ్వేజెస్.....!!
తెలుగులోనే పండిత శిక్షణా పొందినం
ఉద్యోగంలో చేరేనాటికే అన్నర్హతలున్నయ్
ఆద్యంతం తెలుగుభాషనే తెలుగుబోధనే

మేము వేరే మార్గము లేనివాళ్ళం
మేము దుర్మార్గము తెలివనోళ్ళం
మేము సన్మార్గము నడిచెటోళ్ళం
భాషలోళ్ళం బహుల బాధలోళ్ళం
అనేకానేక అవమానాల నడుమ
ఉన్నత పాఠశాలలో ఉద్యోగం చేసినోళ్ళం
విధి నిర్వహణలో వెట్టిచాకిరి చేసినోళ్ళం

అందుకేనేమో సర్వోన్నత న్యాయస్థానం
ఇరువది అయిదేళ్ళ సుదీర్ఘ అన్యాయం
విద్యార్థుల గుణాత్మక విద్యను క్షుణ్ణంగా
అధ్యయనం చేసి పండితుల వరించింది
అక్రమార్కుల పాలిట శిరోధార్యమైంది
ఆయా పండితుల కల సాకారమయింది
ఉన్నతీకరణ ఉత్తమంగ సఫలీకృతమైంది

ఇట్లు
డా"జోగు కృష్ణయ్య
యాచారం మండలం
రంగారెడ్డి జిల్లా



## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట ఆగస్టు 1 (చైతన్య గళం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి గురువారం శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృష్ణమ్మకు పూజలు చేసి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని మర్యాదపూర్వంగా కలిసి శాలువా బోకే అందజేసి సత్కరించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఏపీ సీఎంకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచనలు సలహాలతో పలు అంశాలకు సంబంధించిన వినతి పత్రాలను ప్రాజెక్టు వద్దనే అందజేశారు. వినతులు ఏఏ విషయాల పై... ప్రధానంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కృష్ణానది పరివాహక ప్రాంతమైన నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మద్దిమడుగు శ్రీపతి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో రెండు తెలుగు రాష్ట్రాల అనుసంధానం చేసే హైలెవెల్ బ్రిడ్జి వంతెనను ఏర్పాటు చేసేందుకు సహకారం ఉండాలని తెలిపారు. శ్రీశైలం దేవస్థానం పాలకమండలిలో అచ్చంపేట వారికి అవకాశం కల్పించాలని కోరారు. శ్రీశైలంలో తెలంగాణ అతిథి గృహ నివాసానికి స్థలం కేటాయించమని కోరారు. ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి శ్రీశైలం క్షేత్రంలో నాగర్ కర్నూలు జిల్లా నల్లమల్ల ప్రాంతంలో అమ్రాబాద్, మన్ననూర్ లో ఉంటున్న చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య అంతర్రాష్ట్ర వంతెన మాచర్ల నుండి మద్దిమడుగు దేవస్థానం వరకు హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి మెమోరాండం ఇచ్చారు. ఎమ్మెల్యే కోరిన విషయాల పట్ల ఏపీ సీఎం సానుకూలంగా స్పందించారని, పై అంశాలను చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఏపీ సీఎం సూచించారని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. అన్ని అనుకున్నట్టుగా సవ్యంగా జరిగితే రెండు తెలుగు రాష్ట్రాల దూర భారం తగ్గడంతో పాటు వ్యాపారం ఉపాధి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా అన్ని రంగాల్లో వెనుకబడ్డ అచ్చంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రుణమాఫీ కార్యక్రమంలోభాగంగా బిజెపి రాష్ట్ర పార్టీ




**వెలిగొండ ఆగస్టు 1 (చైతన్య గళం):** ఈరోజు టోల్ ఫ్రీ నెంబర్ తెరిచిన తర్వాత రుణమాఫీ కానీ రైతులచే సంతకాలు నమోదు చేసుకోనే కార్యక్రమంలోభాగంగా బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం హైదరాబాదులో ఈరోజు రాష్ట్ర పార్టీ కార్యాలయ, పడమటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసాన్ మోర్చా కార్యదర్శి నిరంజన్ రెడ్డి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## ఆమనగల్లులో తప్పిన పెను ప్రమాదం



**ఆమనగల్లు ఆగస్ట్ 1 (చైతన్య గళం):** ఆమనగల్లు మండల కేంద్రంలో పెను ప్రమాదం తప్పింది. పట్టణ శివారులో ఉన్న సూర్యలక్ష్మి కాటన్ మిల్ కి సంబంధించిన 33 కెవి లైన్ వైర్లు పట్టణంలోని గుర్రంగుట్ట సమీపంలో తెగి పడడంతో సమీపంలోని నివాసగృహాల్లో సామగ్రి, గోడలు ధ్వంసం అయ్యాయి. అదే సమయంలో అక్కడ పదుల సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో విద్యుత్ శాఖ పర్యవేక్షణ లోపం ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా నివాస గృహాల పై నుండి వైర్లు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మండలంలోని ఇక ప్రతి సోమవారం ప్రజావాణి..

**-మండల తాహసిల్దార్ కరుణాకర్ రెడ్డి.**



**ముదిగొండ ఆగస్టు 01(చైతన్య గళం):** మండల కేంద్రమైన ముదిగొండలోనే ఇక ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని మండల తహసీల్దారు కరుణాకర్ రెడ్డి విలేకర్ల సమావేశంలో గురువారం తెలిపారు. ప్రజలు వారి సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు ఇక ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ముదిగొండ తాహసిల్దార్ కార్యాలయంలోనే ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉంటుందని, దూరం నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి మండలంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల నుంచే ప్రతి సోమవారం ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం మండల కేంద్రం ముదిగొండతో పాటు మండలంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలందరూ వారి సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు రావచ్చు అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటలకు వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు ఉంటారని, ఏ శాఖ పరిధిలోని సమస్యలను నేరుగా అ అధికారి దగ్గర ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుదారులు సోమవారం ఇచ్చే ఫిర్యాదులు (అయిదు రోజులో) శుక్రవారం నాటికి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. ఈ అవకాశాలని మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# మండల అదనపు ఎంపీడీవోగా వెంకటసుబ్రమణ్య శాస్త్రి



**బోనకల్ , ఆగస్టు 01, (చైతన్య గళం):** మండల పరిషత్ అదనపు అభివృద్ధి అధికారిగా మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) గా పనిచేస్తున్న వి వెంకటసుబ్రమణ్య శాస్త్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లకావత్ రాజు తన యొక్క పదవి విరమణ దృష్ట్యా సెలవులపై వెళ్లడంతో ఎంపీఓ వి సుబ్రహ్మణ్య శాస్త్రిని మండల అదనపు పూర్తిస్థాయి ఎంపీడీవో గా కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అదనపు ఎంపిడిఓ వివి సుబ్రమణ్య శాస్త్రీ మాట్లాడుతు మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం పని చేయనున్నట్లు తెలిపారు.వర్షాలు ఎక్కువగా వస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా అదనపు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన వివిఎస్ శాస్త్రికి ఆఫీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు దాతృత్వం

**జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాలకు బిక్షపతి మాస్టారు వితరణ**



**కూసుమంచి ఆగస్టు 01 (జర్నలిస్ట్ డైరీ)**
తాను రిటైర్మెంట్ అయిన విద్యార్థుల కోసం పాటుపడతానంటూ ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు బిక్షపతి మాస్టారు పాఠశాల విద్యార్థుల కోసం తన సంపాదించిన డబ్బు నుండి విద్యార్థులకు స్కూలుకు ఉపయోగపడే విధంగా వాటర్ కూలర్ స్టేజి పోడియం సీలింగ్ ఫ్యాన్ లను బహుకరించాడు వివరాల్లోకి వస్తే తాను పనిచేసిన
జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాలలో మే 31వ తేదీన రిటైర్ అయిన కనుకుల బిక్షపతి స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ సారు పాఠశాలకు 25 వేల రూపాయలు విలువచేసే వాటర్ కూలర్ ను పదివేల రూపాయలు విలువ చేసే పోడియం ను బహుకరించారు. పాఠశాలలోని 125 మంది విద్యార్థినీ విద్యార్థులకు మొత్తం పదివేల రూపాయలు విలుచేసే జామెట్రీ బాక్సులను ప్రతి ఒక్కరికి ఒకటి చొప్పున బహుకరించారు జడ్.పి.హెచ్.ఎస్ చేగొమ్మ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.రాధాకృష్ణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వి.తిరుపమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సహ ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్ రావు, సిహెచ్.రవి కిరణ్, బి.అమ్రు, బి.యాదగిరి, వి.శ్రీనివాసరావు, ఎస్.డి షహనాజ్ బేగం, పి.రాజు, ఎం.ఝాన్సీ రాణి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఎం.అనిల్ కుమార్, బి.రామనారాయణ సింగ్, ఎండి.జాన్ పాషా పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకున్నది

**-ఇందిరమ్మ కాలం నుంచి దళితులపై ప్రత్యేక దృష్టి సారించిందే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి ఆగస్టు 1 (చైతన్య గళం):** ఇందిరమ్మ కాలం నుంచి దళిత అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుబడి ఉందని, నాటి "గరీబీ హటావో" నినాదం నుంచి నేటి వర్గీకరణ వరకు కాంగ్రెస్ పార్టీ దళితులపై ప్రత్యేక దృష్టి సారించి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.ఎస్సీ ABCD వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిస్థాయిలో స్వాగతించి నేటి నుంచే వర్గీకరణ ను పరిగణలోకి తీసుకొని రానున్న రోజుల్లో నిర్వహించే ప్రభుత్వ పరమైన అంశాలన్నింటిలో ABCD వర్గీకరణ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వర్గీకరణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన శ్రమ ఎంతగానో ఉందని ఆ శ్రమ ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేసిందని ఆయన పేర్కొన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగొనంగానే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు తగిన చర్యలు చేపడుతుందని ఆయన వివరించారు.ఎస్సీ వర్గీకరణ పై ప్రత్యేక ఆర్డినేషన్ ను సైతం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచనలో ఉందని ఆయన పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగ జీవిత త్యాగ ఫలితమే ఈ తీర్పు

- -మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు అభినందనలు.
- -మాదిగ అమరుల త్యాగాలకు ఈ తీర్పు అంకితం..
- -వర్గీకరణనకు సహకరించిన బిజెపి పెద్దలకు ధన్యవాదాలు..
- -మండల MRPS ఇంచార్జీ నూకల నాగేశ్వరరావు మాదిగ, భద్రం మాదిగ.



**ముదిగొండ ఆగస్టు 01(చైతన్య గళం):** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం తన జీతాన్నే త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ త్యాగ ఫలితమే నేడు వర్గీకరణ తీర్పుని మండల MRPS, MSP ఇంచార్జీ నూకల నాగేశ్వరరావు మాదిగ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అన్న ఎన్నో అవమానాలు, అవహేళనలను, అరెస్టులను జైలను అధిగమించి జాతి కోసం, జాతి ప్రయోజనాల కోసం 30 సంవత్సరాలుగా ఏకదాటగా పోరాడి నేడు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలుకు ప్రధాన కారకులైన మందకృష్ణకి జాతి జీవితకాలం రుణపడి ఉంటుందన్నారు. మాదిగ జాతికి మందకృష్ణ అన్న ఎస్సీ వర్గీకరణ అంకితం చేశారున్నారు. వర్గీకరణనకు సహకరించిన బిజెపి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి సహకరించిన మీడియా మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. రానున్న తరానికి వారు భవిష్యత్తుకు పునాది వేసిన మాదిగ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముదిగొండ మండల అంబేద్కర్ ప్రధాన సెంటర్లో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బానసంచార కాల్చి కేక్ కట్ మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు . దీంతో మండలంలో కొత్త వాతావరణం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ముదిగొండ మండల ఎంఆర్పిఎస్, ఎంఎస్పి వివిధ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు నాయకులు భారీగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఎస్సీ వర్గీకరణతో దళితుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది:

**-మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ**
**-మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నాయకులు**



**బోనకల్,ఆగస్టు 01,(చైతన్య గళం):** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తూ వర్గీకరణ బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని మోసి అలుపెరగని పోరాట యోధుడిలా విరామం లేకుండా దేశంలో అన్ని రాజకీయ నాయకులను ఏకతాటిపైకి తెచ్చి ఈరోజు వర్గీకరణ ఫలాలను అందించేందుకు కృష్ణ మాదిగ ఎంతగానో కృషి చేశారని కీర్తించారు.ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు,సహకరించిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు చెప్పారు.30 ఏళ్ల నిరీక్షణకు తెరపడడంతోపాటు మందకృష్ణ మాదిగ చిరకాల వాంఛ నెరవేరిందనీ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఖమ్మం బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఎస్సీ కులస్థులు సంబురాలు చేసుకున్నారు.
సుప్రీంకోర్టు తీర్పుతో కోట్లాది మంది దళితుల చిరకాల స్వప్నం నెరవేరబోతోందనీ జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,కోట హనుమంతరావు మాదిగ అన్నారు.మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగిన 3 దశాబ్దాల పోరాటాలు ఫలించాయనీ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు మాదిగ,మర్రికంటి గంగాధర్ మాదిగ,మండల నాయకులు మంద అశోక్ మాదిగ,మర్రి కరణం మాదిగ,వేల్పుల అర్జున్, తాళ్లూరి ప్రకాశం, గద్దల ఉపేందర్,పాటిబండ్ల నవీన్,ఎమ్మార్పీఎస్ శ్రేయోభిలాషులు గద్దల వెంకటేశ్వర్లు,చిలక నాగభూషణం,కోట కొండ, యంగళ కనకయ్య,తాళ్లూరి సురేష్,తోటపల్లి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు.

**-అసెంబ్లీ లో మహిళల పై చేసిన వ్యాఖ్యలను ఉపసహరించుకోవాలి.**



**భూపాలపల్లి టౌన్ (చైతన్య గళం): ,ఆగస్టు 1.** బుధవారం రోజున అసెంబ్లీలో మహిళలను అగౌరవ పరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన అనుచిత వాక్యలను నిరసిస్తూ, మహిళలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రివర్యులు, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్ లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి,వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, జాగృతి జిల్లా మాజీ అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ,గండ్ర యువసేన అధ్యక్షుడు కరాటే శ్రీను,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు కరీం,మాజీ ఎంపీపీ విద్యా సాగర్ రెడ్డి,జిల్లా నాయకులు సిద్ధు,కుమార్ రెడ్డి,ప్రేమ్,యూత్ నాయకులు జరుపుల భాస్కర్, ఆకుదారి మనోహర్,గణేష్, శ్రీరామ్ మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.